వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 134
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
ఫిబ్రవరి 17, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## ధమ్సప్ తమ్మిశెట్టి.. వెంకన్న

- కోకకోలా డిస్ట్రిబ్యూటర్‌గా వెంకటేశ్వర్లు తనదైన ముద్ర
- శీతలపానీయాల పంపిణీలో నంబర్ వన్
- వ్యాపార రంగంలో పరకాలలో అగ్రస్థానం

7లో..



కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న సిరి గ్రామైఖ్య సంఘం మహిళలు

# కంచే చేను మేస్తే..

- రూ.17 లక్షల గోల్ మాల్
- మహిళా పొదుపు సంఘంలో అవినీతి పర్వం
- ధర్మసాగర్ మండలం సిరి గ్రామైఖ్య సంఘంలో ఘటన
- సొంతానికి వాడుకున్న వీఓఏ
- తిరిగి చెల్లిస్తానంటూ బుకాయింపు
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు



మహిళా పొదుపు సంఘంలో గోల్ మాల్ జరిగింది. బ్యాంకులో డబ్బులు కట్టమని ఇస్తే ఏకంగా రూ.17లక్షలు సొంతానికి వాడుకున్న ఘటన వెలుగు చూసింది. కంచే చేను మేస్తే అన్నట్లుగా మహిళా పొదుపు సంఘాల బలోపేతానికి పనిచేయాల్సిన వీఓఏనే సభ్యులు చెల్లించిన డబ్బులను బ్యాంకు ఖాతాలో జమచేయకుండా తన ఇష్టానుసారంగా ఖర్చుచేయడం వివాదాస్పదంగా మారింది. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో సిరి గ్రామైఖ్య సంఘం సభ్యులు శ్రీనిధి సంస్థ నుంచి రుణాలు పొందాయి. అయితే రుణాలకు నెలవారి చెల్లింపులను సిరి గ్రామైఖ్య సంఘంలో వీఓఏ గా పని చేస్తున్న పద్మకు చెల్లిస్తున్నారు. సభ్యులు చెల్లించిన డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సిన సదరు అధికారి అక్రమ మార్గంలో సొంతానికి వాడుకుంది. ఇలా ప్రతి నెల కొంత చొప్పున సుమారు రూ.17 లక్షల వరకు ఆమె ఖర్చుచేసుకుంది. అయితే గతంలోనే డబ్బుల విషయమై ప్రశ్నించగా.. తను సొంతానికి వాడుకున్నానని, తిరిగి చెల్లిస్తానంటూ బుకాయించినట్లు బాధిత మహిళలు తెలిపారు. నేటికీ ఆమె నుంచి స్పందన రాకపోవడంతో బాధితులంతా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ కు చేరుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. వీఓఏ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. - వరంగల్ వాయిస్, హనుమకొండ



8లో..

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- భారీ కటౌట్ కు పాలాభిషేకం
- 72వ జన్మదినం సందర్భంగా 72 కిలోల భారీ కేక్ కట్టింగ్
- వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు



2లో..

## 'ఓయో'కు అనుమతి ఇవ్వొద్దు

- కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేకు వినతి
- గ్రీవెన్స్ లో 76 వినతులు



2లో..

## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల ఏర్పాటు
- గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి | వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



8లో..

## వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరిస్తాం..

- కేఎంసీ ఏడీకి మెస్ కార్మికుల వినతి
- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి సమస్య

# 'ఓయో'కు అనుమతి ఇవ్వొద్దు

- కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేకు వినతి
- గ్రీవెన్స్ లో 76 వినతులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పట్టణం రంగశాయిపేటలోని జనావాసాల్లో ఓయో లాడ్జికి ప్రభుత్వం అనుమతి ఇవ్వొద్దని కోరుతూ సోమవారం గణేష్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బల్దియాలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కూడా లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, కార్యదర్శి గోవిందం దామోదర్, మదూరి సోమన్న గౌడ్ మాట్లాడుతూ గవిచర్ల జంక్షన్ లోని జానవాసాలా మధ్య ఓయో లాడ్జికి అనుమతి ఇస్తే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. నిజంగా సదరు భవంతికి అనుమతి లేకుంటే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల ప్రదేశంలో నాలుగు అంతస్తుల్లో నిర్మించిన భవనాన్ని కొందరు అక్రమ మార్గంలో ఓయో లాడ్జికి కేటాయించేలా లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పరికిపండ్ల రాజేశ్వర్ రావు, ఉమ్మాగాని గణేష్, వీరన్న, కొమురల్లి తదితరులు పాల్గొన్నారు.

### 76 వినతలు..

నగరంలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు 76 వినతులు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఇంజనీరింగ్ విభాగంలో 22, హెల్త్, సానిటేషన్ లో ఏడు, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)కు నాలుగు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 31, తాగునీ సరఫారాకు 10, హార్టికల్చర్ విభాగానికి రెండు వినతులు వచ్చినట్లు పేర్కొన్నారు. కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించి ఆయా విభాగాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి ఇంచార్జి సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల ఏర్పాటు
- గ్రీవెన్స్ వినతులపై ప్రత్యేక దృష్టి
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మార్చి 5నుంచి నిర్వహించనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4,967, ఒకేషనల్ 848 మొత్తం 5,815 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5,739, ఒకేషనల్ 767 మొత్తం 6,506 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 9240205555 ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతారాయంగా విద్యుత్తు సరఫరా, బీఎస్ ఎన్ ఎల్ ఇంటర్నెట్, ఫస్ట్ ఎయిడ్ శిబిరం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, జడ్పీసీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, విద్యుత్తు, ఆర్‌టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అర్జీలను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులను పరిషరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. నేటి ప్రజావాణిలో మొత్తం 86 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూశాఖకు సంభంధించినవి 33, వ్యయసాయశాఖ 7, డీఆర్డీఓ, జీడబ్ల్యూ ఎంసీ, ఎంజీఎంకు ఐదు చొప్పున, సంబంధిత శాఖల నుంచి మిగిలిన వినతులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, జడ్పీసీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డైరీ ఆవిష్కరణ..

2025 సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ, డిప్యూటీ సీఈఓల సంక్షేమ సోమవారం సంఘ నూతన డైరీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, డీపీఓ కల్పన, డిప్యూటీ సీఈవో వసుమతి, తదితరులు పాల్గొన్నారు.



# వినతుల పరిష్కారానికి చర్యలు

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వైవీ గణేష్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 70 వినతులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. శిక్షణ తరగతులు

- పాల్గొన్న రవీందర్ నాయక్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నియమితులైన ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నాగార్జునసాగర్ లో ఏడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో వరంగల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ గూగులోత్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా కార్యకర్తలకు రాజ్యాంగం పట్ల అవగాహనా కల్పించడంతోపాటు జై బాపు, జై సంవిధాన్, జై భీమ్ పై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గత 75 సంవత్సరాల నుంచి అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన పనులన్నీ వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణలో వరంగల్ జిల్లా నుంచి గూగులోత్ రవీందర్ నాయక్ పాల్గొనడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# పెండింగ్ బిల్లులు చెల్లించండి

- ఎంపీడీఓకు పంచాయతీ కార్యదర్శుల వినతి

**వరంగల్ వాయిస్, దామెర :** దామెర మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో గజ్జల విమలకు వినతిపత్రం సమర్పించారు. గత సంవత్సరం పంచాయతీల పాలకవర్గాల కాలపరిమితి ముగిసినప్పటి నుంచి గ్రామ పంచాయతీల్లో రోజువారి నిర్వహణ ఖర్చులైన పాశుద్ధ్యం, ట్రాక్టర్ డీజిల్, బ్లీచింగ్ పౌడర్, పాశుద్ధ్య సామాగ్రి, వీధిదీపాల నిర్వహణ, తాగునీటి నిర్వాహణ, పైపులైన్ల మరమ్మతులు మొదలైన పనుల నిర్వహణకు అరువు రూపంలో తీసుకువచ్చి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. వేసవికాలం సమీపిస్తున్నందున సమస్యలు మరింత జఠిలమయ్యే అవకాశం ఉన్నందున వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగా చారి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల పోరం ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ హర్షం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్, జాయింట్ సెక్రటరీ శివశంకర్, వేణుమాధవ్, మణిద్వీప్, కవిత, సిరివెన్నెల, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సాధకుడు కేసీఆర్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కేసీఆర్ అంటే తెలంగాణ ఉద్వేగం, ఉద్రేకం, తెలంగాణ స్వాభిమానం, సమున్నత అస్తిత్వం, ఉద్యమ పటుత్వం, ఆవేశాల అగ్నితత్వం, అనురాగాల అమృతత్వం, ప్రజాగళం, ఆత్మగౌరవ రణం, అభ్యుదయమని బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ ఎంపీపీ బాలునాయక్, పట్టణాధ్యక్షులు కత్తెరశాల విద్యాసాగర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి అన్నప్రసాదాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సాధకుడు కేసీఆర్ కృషితో ప్రత్యక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దుష్ట కాంగ్రెస్ పాలన అంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఉమ్మడి పాలనలో మన భాష, యాసలను అవహేళలనకు గురవుతుంతే కేసీఆర్ ఉద్యమించి స్వరాష్ట్ర కలను నిజం చేశారన్నారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. దశాబ్దాల అణిచివేత, దోపిడీ పీడల నుంచి తెలంగాణ జాతికి విముక్తి కల్పించిన ప్రజలను మోసం చేసిన పచ్చపాలకులు రంగు మార్చి మరో మారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారం చేపట్టడం ఎంతో దూరం లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకలు పాల్గొన్నారు.

## తొర్రూరులో ప్రత్యేక పూజలు..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాటి మీద దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి వేల్పుకొండ రాంబాబు, తొర్రూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం కేక్ కట్ చేసి తెలంగాణ జాతిపిత కేసీఆర్ పుట్టిన రోజు సంబరాలు ఘనంగా పార్టీ నాయకులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ పోనుగోటి సోమేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి నలమాస ప్రమోద్ పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎస్కే అంకుస్, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, శ్యామకూరి ఐలయ్య, కాలు నాయక్, కర్నే నాగరాజు, గుగులోతు శంకర్, రాయిసెట్టి వెంకన్న, లెగల వెంకట్ రెడ్డి, మయూరి వెంకన్న, పెర్ల జంప, తుర్పటి రవి, విరారెడ్డి, దామోదర్ రెడ్డి, లింగన్న, రమేష్, స్వామి, ఉప్పల్య, పూలమ్మ, రాములు, రాజమౌళి, కొండ వెంకన్న, టీకు నాయక్ బాలు నాయక్, ఆశయ్య, రాజు, నాయకులు మురళీ, యాకు, మల్లేష్, రంజిత్, రాంబాబు, శ్రీను, సోమలింగం, సోమయ్య, భిక్షపతి, లింగన్న యాదవ్, సంపత్, కవర్ల శ్రీను, అరుణ్, యాకయ్య ,అలాగే పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో జీవించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు మురళి, వెంకన్న, కిరణ్, రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 36వ డివిజన్ లోని ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీ మసూద్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ విచ్చేసి కేసీఆర్ కేకులు కట్ చేసి బీఆర్ఎస్ కార్యకర్తలకు 36వ డివిజన్ ప్రజలకు కేసీఆర్ అభిమానులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మసూద్, 36వ డివిజన్ అధ్యక్షుడు వేల్పుకొండ యాకయ్య, మాజీ కార్పొరేటర్ షర్ఫుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, అంకూస్, రాజ్ కుమార్, ఎండీ అబ్బు గణేష్, నవీన్ పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా దేవయాగం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర సాధకులు, నాటి ఉద్యమ నేత, నేటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్యమంత్రిగా కావడానికి భగవంతుని కృప కలగాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఉర్సు ఆర్య సమాజ మందిరంలో కార్పొరేటర్ మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతులు దేవయాగం నిర్వహించారు. ఆర్య సమాజ మందిరం మంత్రి గుడిమల్ల వేద ప్రకాష్ మంత్రోచరణ గావించారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ ఉద్యమించడం వలననే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 9 1/2 సంవత్సరాల పరిపాలించి పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయాడాని కొనియాడారు. అలాగే మంకీ ఫుడ్ కోర్ట్ లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వనం కుమార్, నాయకులు మరుపల్ల గౌతమ్, శెట్టి మోహన్, పోలేపాక రాజన్ బాబు, కళ్యాణపు వెంకటేశ్వర్లు, పోలేపాక మల్లేశం, చీర రమేష్, కుడికాల సాంబశివరావు, వేల్పుగొండ నర్సింగ్గం, గౌడ రాము, చింతపట్ల ప్రశాంత్, గుల్లపెల్లి కరుణ, మిరియాల కుమారస్వామి, అన్న శ్రీనివాస్, కుండే సదానందం, నరిగే సదానందం, మంద బాబు, ఆకుతోట మంజుల, ఆవుల స్వరూప, ఆర్య సమాజ ప్రతినిధులు గుడిమల్ల వేద ప్రకాష్, గుడిమల్ల శ్రీను, తౌటు జ్ఞాన్ దేవ్, బక్కి సుధాకర్, గుడుమల్ల ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల యూత్ అధ్యక్షుడు సన్నత్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కు నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్ సత్తా చాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు గురుజపెల్లి ప్రకాష్ రావు, మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, మాజీ కార్పొరేటర్లు చందుపట్ల సుజాత తిరుపతి రెడ్డి, దామెర మొగిలి, నాగరాజు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో..



**వరంగల్ వాయిస్, నడికూడ :** స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం నడికూడ మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మండల ప్రజలకు, అంగన్వాడీ పిల్లలకి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని సాధించిన గొప్ప నాయకుడు, ప్రజా హక్కుల కోసం అవిరామంగా పోరాడిన ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అని, ప్రజా సంక్షేమాన్ని తన రాజకీయ జీవిత లక్ష్యంగా మార్చుకున్న ఆయన, అభివృద్ధి దిశగా తెలంగాణను నడిపించి, స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు నందికొండ జయపాల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు. వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, యూత్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ ..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సూచనల మేరకు 5వ డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మిషన్ హాస్పటల్ లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పున్నం చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు కోసం కేసీఆర్ ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, కానుగంటి అరవింద్, నారాయణగిరి రాజు, గుగులోతు రమేష్ నాయక్, దాసరి సమ్మన్న, ప్రభాకర్, మహేష్, రవి, అమర్, రాము, వినయ్, విశాల్, మహిళా అధ్యక్షురాలు లతా, రవళి, రమక్క, ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వంపై చెరగని సంతకం కేసీఆర్

## ● కేయూలో ఘనంగా జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, కేయూ :** స్వరాష్ట్రం కోసం ఉద్యమ పార్టీని స్థాపించి తనదైన మొక్కవోని దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన కారణజన్ముడు, బంగారు తెలంగాణ స్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఇంచార్జి జెట్టి రాజేందర్ అధ్యక్షతన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. వృక్షార్చన కార్యక్రమంలో పార్టీ ముఖ్యులు డా.బొల్లికొండ వీరేందర్, డా.పాలమాకుల కొమురయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, బీఆర్ఎస్వీ క్యాంపస్ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి స్వరాష్ట్ర సాధకుడు, సాధించిన రాష్ట్రం సుస్థిర అభివృద్ధి స్థాపకులు కేసీఆర్ జన్మదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ఒక మహత్తరమైన కార్యక్రమమని వారు అన్నారు. అనతికాలంలోనే మళ్లీ తెలంగాణ ప్రజలు కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకోవడం చూస్తుంటే ఆయనకు తెలంగాణ మధ్య ఉన్న తల్లీబిడ్డల బంధం గురించి అర్థం చేసుకోవచ్చన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు డా అరూరి రంజిత్, లంక రాజగోపాల్, కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, నేతలు గొల్లపల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, పస్తం అనిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి పరీక్షల కేంద్రం సందర్శన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తో కలిసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని కంటి పరీక్షల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ గతంలో కంటి పరీక్షలు చేసిన స్కూల్ చిల్డ్రన్స్, జిల్లాలో 970 మందిని గుర్తించి, తిరిగి మరల పరీక్షలు నిర్వహించి, వారిలో ఎవరికైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి, అవసరమైన కంటి అద్దాలు ఇవ్వడం కోసం జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో వైద్యాధికారులచే, పిల్లలందరినీ పరీక్షించి, కంటి చూపు ప్రాబ్లం ఉన్న వారిని అందరిని 102 వాహనంలో, ఆర్బీఎస్కే వాహనంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నిపుణులైన నేత్ర వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన అద్దాలు అందచేయబడతాయని, అదేవిధంగా ఇంకా ఎక్కువ ప్రాబ్లం ఉన్నచో, శస్త్ర చికిత్సలు అవసరం వారికి వరంగల్ రీజినల్ ఐ హాస్పిటల్ గాని, హైదరాబాద్ సరోజినీ దేవి హాస్పిటల్ గానీ రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ రాములు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ శ్రీ కుమార్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రాణా ప్రతాప్, డాక్టర్ హర్షవర్ధన్ ఆర్ఎం, జిల్లాలోని ఆప్తాలమిక్ ఆఫీసర్స్ సుబ్బలక్ష్మి, బాలాజీ, కృష్ణ, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్, జోత్స్న, రాజ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కరుణాకర్ ఎంపిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఏవీవీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి టి. కరుణాకర్ ఈనెల 14న జేఎన్ఎస్ హనుమకొండలో నిర్వహించిన వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్-16 షార్ట్ పుట్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి ఈనెల 18, 19 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో జరుగబోయే 11వ తెలంగాణ యూత్ ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. ఏ. భుజేందర్ రెడ్డి తెలిపారు. కరుణాకర్ చదువుతో పాటు ఆటలు బాగా ఆడి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ఆవరణలో కరుణాకర్ ను పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ టి. వాసుదేవులు, ఉపాధ్యాయ బృందం నవీన్, సంధ్యారాణి, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, భాస్కర్, సురేష్, వసంత రాణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మహేందర్, రాజశేఖర్ లు, జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి అభినందించారు.

# 32 వ డివిజన్‌లో కుక్కల పట్టివేత



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి స్థానిక ప్రజలు విధి కుక్కలతో ఇబ్బంది పడుతున్నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి నేరుగా డివిజన్ లోని వీధి కుక్కలని పట్టించడం జరిగింది. అదేవిధంగా స్థానిక ప్రజలు కార్పొరేట్ ను త్వరగా స్పందించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమ లో కార్పొరేటర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

# వంగపహాడ్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ 02వ డివిజన్ లోని వంగపహాడ్ గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న ాష్ట్రాన్ని తన పదేళ్ల పాలనలో దేశానికే దిక్సూచిగా మార్చిన దార్శనికుడు కేసీఆర్ అని రాకేశ్ రెడ్డి అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కేసీఆర్ జన్మదినం సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సారథ్యంలో ఘనంగా బర్త్ డే వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరారోగ్యాలతో ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద బెట్టడం ఖాయమని తెలిపారు.


## సత్యవతి రాథోడ్ క్యాంపు కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మాజీ మంత్రి, శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ విప్ సత్యవతి రాథోడ్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యవతి రాథోడ్ ఆదేశానుసారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులుల బొడ శ్రీను నాయక్, బీసీ రాజ్యధికార సమితి జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్, అర్జున్ చౌహన్, బొమ్మకంటి వెంకట్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముంజల రాజేందర్ గౌడ్, కొడుపుగంటి శ్రీధర్, కుమ్మరికుంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రికి ఆలయాల్లో ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

## హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26న మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంతో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహాశివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు పాల్గొన్నారు.

# పెద్దవంగర మండలానికి 108 అంబులెన్స్

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

వరంగల్ వాయిస్, తొర్రూరు : ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి హామీ నెరవేర్చారు. పెద్దవంగర మండల ప్రజలకు త్వరలో అంబులెన్స్ మంజూరు చెపిస్తానని మాట ఇచ్చి నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని మంజూరు చేపించారు. పెద్దవంగర మండల ప్రజలకు 108 నూతన అంబులెన్స్‌ను ఎమ్మెల్యే మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఈ అంబులెన్స్ సౌకర్యం మండలంలో అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్.. ప్రజా వ్యతిరేక బడ్జెట్

## ➲ 19న నిరసనను జయప్రదం చేయండి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 18, 19న దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీల పిలుపు మేరకు వరంగల్ జిల్లా కమ్యూనిస్టు, విప్లవ పార్టీల సమావేశం సోమవారం శివనగర్ సీపీఐ తమ్మర భవన్ లో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయకుండా ఇంకా తగ్గించి సంపన్నులకు రాయితీలు కల్పించిందని, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర లేదు భారత ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీ పూర్తిగా ప్రైవేటీకరణ చేయడం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం, వైద్య, విద్యా రంగాలకు రంగాలను నిర్లక్ష్యం చేయడం ప్రజా పంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించడం మొదలగు ప్రజా ద్రోహ విధానాలను మోడీ ప్రభుత్వం బడ్జెట్ లో ప్రవేశపెట్టిందని వారు ఆరోపించారు. దేశంలోని 200 మంది శత కోటీశ్వరులపై సంపద పన్ను ప్రవేశపెట్టాలని, కార్పొరేట్ సంస్థలపై పన్ను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 19న వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్ లో ఉదయం 11 గంటలకు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ఎంసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎస్ యూసీఐ (సీ) నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఏకశిలా జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

## ▪ వరంగల్ కలెక్టర్ కు విద్యార్థి సంఘాల నేతల వినతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా కేంద్రంలోని కొత్తవాడ ప్రాంతంలో ఉన్న ఏకశిలా మహిళా జూనియర్ కళాశాలలో మహిళా విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన కళాశాల లెక్చరర్ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ. నాగరాజు , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఏబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాలు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలకు పంపిస్తుంటే వారికి సొంత పిల్లలు మాదిరిగా చూసుకోకుండా విద్యార్థులకు చదువు పాఠాలు చెప్పాల్సిన అధ్యాపకులు ఈ రకంగా విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల వ్యవధిలో ఏకశిలా విద్యాసంస్థలలో వరస సంఘటనలు జరుగుతున్నా, విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్న జిల్లా యంత్రాంగం పట్టించుకునే పరిస్థితులు లేవని విమర్శించారు.అంతేకాకుండా వరంగల్ జిల్లా కేంద్రం వేణు రావు కాలనీ ప్రాంతంలో అనుమతి లేకుండా ఏకశిలా యాజమాన్యం బాయ్స్ జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న కనీసం ఆ కళాశాల వైపు కన్నెత్తి చూసే సాహసం చేయలేని స్థితిలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఉన్నారని వారు కలెక్టర్ కు వివరించారు. వరుస సంఘటనలకు కేంద్రంగా మారిన ఏకశిలా జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, వరంగల్ జిల్లా వేణు రావు కాలనీలో అనుమతి లేకుండా నడుస్తున్న ఏకశిలా జూనియర్ కళాశాలను మూసివేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బీ జిల్లా కన్వీనర్ రోహిత్, మోహన్ నాయక్, డీవైఎఫ్ఐ నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, గణపురం :** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో గడిచిన మూడు రోజుల నుంచి కనుల పండువగా శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, బొడ్రాయి, పోచమ్మ, పెద్దమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. కాగా, సోమవారం ఉదయం జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకే ఓటేయండి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా 21వ డివిజన్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపంచవలసిందిగా కోరుతూ బీజేపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు బీజేపి బలపర్చిన అభ్యర్థి పులి సరోతం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే విద్యా రంగానికి చెందిన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తారన్నారు. అలాగే ప్రభుత్వాన్ని ప్రశ్నించే అభ్యర్థి అని తెలిపారు. అందుకే.. బీజేపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశకర్, మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత, ఓబీసీ మోర్చ నాయకులు కోమకుల నాగరాజు, కోట సతీష్, కో–ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు కిషన్ రావుకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో కిసాన్ దివస్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, వివిధ పంటలు పండిస్తూ, అధిక దిగుబడి సాధిస్తున్న ఆదర్శ రైతు వరికెల కిషన్ రావుకు ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్, వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారులు కే.అనురాధ, ప్రధాన శాస్త్రవేత్త దిలీప్ కుమార్, జీడబ్ల్యూఎంసీ ఉద్యానవన శాఖ అధికారి రమేష్ లు మెమొంటో, ప్రశంసా పత్రం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేయడమే కాకుండా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటల్లో అధిక దిగుబడి సాధించినందుకు గాను ఈ సన్మానం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సన్మానం పట్ల  వరికెల కిషన్ రావు కు బంధువులు, మిత్రులు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు.

# అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మహాత్మ జ్యోతిరావు పూలే, డా. బీఆర్.అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, సేవారత్న, సాహిత్యరత్న, ఉత్తమ సర్పంచ్, ఉత్తమ ఎంపీటీసీ విద్యారత్న, ఉమెన్ లీడర్ షిప్ జాతీయ అవార్డుల స్వీకరణకు గాను... బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ), ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా కమిటీ వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ మహారాష్ట్రలోని పుణెలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు. 2025 మార్చి 25న పూణెలో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ కు వెస్టర్న్ ఇండియాలోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారుగా 500 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేశారు. ఒక రోజు పాటు నిర్వహించే ఈ సభలో ఉదయం పశ్చిమ భారత దేశం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ & మైనారీటిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును. ఈ అవార్డులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీటిలతో పాటుగ పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా దరఖాస్తు చేయవచ్చును, అదే విధంగా సామాజిక ఉద్యమ కారులు, సంఘ సేవకులు, కవులు, రచయితలు, గాయకులు ఈ దరఖాస్తులకు అర్హులవుతారు. ఈ బహుజన సాహిత్య అకాడమీకి జాతీయ అధ్యక్షుడిగా నల్లా రాధాకృష్ణ, సెలెక్షన్ కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్ బాధ్యత నిర్వహిస్తున్నారు. పై అవార్డులకు దరఖాస్తు చేయదలిచినవారు బొమ్మకంటి రాజేందర్ మహంకాళి కాలనీ గట్లకానిపర్తి శాయంపేట మండలం, 6–8–100/– బ్రాహ్మణవాడ చౌరస్తా హన్మకొండ జిల్లా సెల్ 9989949653, 7386409653లలో సంప్రదించవచ్చన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ వితరణ



**వరంగల్ వాయిస్, నెల్లుట్ల :** లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సౌజన్యం తో నెల్లుట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ వితరణ చేశారు. సోమవారం సాయంత్రం క్లబ్ అధ్యక్షుడు డా. పి. నాగేశ్వర రావు పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి.లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు ముఖ్య అతిథులుగా ఈ వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ సమ్మక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత స్వాగతం తెలిపిన ఉపాధ్యాయుడు ఎం.కుమారస్వామి మాట్లాడుతూ తాను కోరిందే తడువుగా స్పందించి వితరణ కార్యక్రమం చేపట్టిన క్లబ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు మాట్లాడుతూ భవిష్యత్ లో దంత, నేత్ర పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ రోజు వితరణ చేసిన స్పోర్ట్స్ కిట్ లో క్యారమ్ బోర్డ్, చెస్ బోర్డు, టెన్నికాయిట్ రింగ్స్, స్కిప్పింగ్ థ్రెడ్స్ ఉన్నాయని వీటిని స్పాన్సర్ చేసిన జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ లయన్ ఆర్. రమణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎం.మంజుల, ఉషారాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# తలనీలాలు భద్రంగా ఉన్నాయి

**తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు**

**వక్ఫ్ బోర్డ్ ఇన్ స్పెక్టర్ రియాజ్**



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ప్రముఖ యాత్రా స్థలమైన పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ యాకుబ్ షావలీ బాబా దర్గా కళ్యాణకట్టలో తలనీలాలు మాయం అవుతున్నట్టు పలు పత్రికల్లో కథనాలు వెలువడిన నేపథ్యంలో సదరు వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్ స్పందించారు. గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు తలనీలాలు మాయం కథనంలో ఎలాంటి నిజాలు లేవని అంతా అవాస్తవమని తేల్చి చెప్పారు. తలనీలాలు ఎవరు తిసుకుపోలేదని వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో, సీసీ కెమెరాల పర్యవేక్షణలో భద్రపరిచామని చెప్పారు. తల నీలాల సరుకు కొంత మేరకు అమ్మకం చేసి వక్ఫ్ బోర్డ్ లో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఇలాంటి తెలిసి తెలియని అవాస్తవాలు ప్రచారం చేయొద్దని పలువురికి సూచించారు.

# కమలాపూర్ ఎంఈఓగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల విద్యాధికారిగా సోమవారం కె శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రామకృష్ణ రాజు పదవీ విరమణతో పోస్ట్ కాళీ కాగా, విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇవాళ కమలాపూర్ మండలం శనిగరం పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీధర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా, స్కూల్లో నెలకొన్న సమస్యల సాధనకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుభాష్, నాగేందర్, శ్రీనివాస్, స్వర్ణలత, స్రవంతి, కరుణ లు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**100 క్వింటాళ్లు స్వాధీనం**



**వరంగల్ వాయిస్, క్రైం :** చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని డంప్ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, చెన్నారావుపేట పోలీసులతో కలిసి ననుమాస పవన్ కుమార్ ఇంటిపై పోలీసులు దాడి చేసి సుమారు 100 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. సుమారు వీటి విలువ రూ.2,50,000 ఉంటుందని, స్వాధీనం చేసుకున్న ఆస్తిని నిందితులను తదుపరి చర్యలు కోసం చెన్నారావుపేట పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ జి.బాబులాల్, టాస్క్ ఫోర్స్ టీమ్, చెన్నారావుపేట పోలీసులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో 39 మందికి జరిమాన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ లో మొత్తం 39 మందిపై కేసు నమోదు చేసినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ జి. సీతారెడ్డి వెల్లడించారు. ఈ 39 మందిని కోర్టులో హాజరుపరచగా రూ.47,300 జరిమానా విధిస్తూ మేజిస్ట్రేట్ రాజశేఖర రెడ్డి తీర్పునిచ్చారన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 12 మందికి రూ. 5,900 జరిమానా విధించినట్లు సీఐ సీతారెడ్డి పేర్కొన్నారు.

# మాకు చావే శరణ్యం..

- భూకబ్జాదారులతో వేగలేమంటూ మహిళ కన్నీళ్లు
- వితంతువు అని చూడకుండా దౌర్జన్యం
- న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** అయ్యా మీకు రెండు చేతులు జోడించి మొక్కుతున్న నాకు న్యాయం చేయండి.. మీరు న్యాయం చేయకపోతే మాకు చావే శరణ్యం, కబ్జాదారుల నుంచి బతకడం కష్టంగా ఉంది మీరే దిక్కు అంటూ కమలాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి మహిళ కన్నీళ్లతో ఆవేదన వ్యక్తం చేస్తూ ఎస్ హెచ్ఓ హరికృష్ణకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు అరుణ తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ కు చెందిన నిరుపేద పద్మశాలికి చెందిన తవుటం సూర్య ప్రకాష్ కు 1987లో ప్రభుత్వం పద్మశాలి బీసీ కాలనీలో రెండు గుంటల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో సూర్యప్రకాశ్ చనిపోగా భార్య అరుణ పిల్లలతో కలిసి కుటుంబ పోషణ కోసం మహారాష్ట్రలోని భీవండికి వెళ్లి పోయింది. అప్పటి నుంచి ఇంటి



స్థలం ఖాళీగా ఉండగా గత ఏడాది క్రితం నిలువ నీడ కోసం అరుణ ఇంటి పనులు చేపట్టేందుకు సిద్ధం కాగా, స్థానిక ఎస్సీ కులానికి చెందిన పులి రాజు అనే వ్యక్తి భయభ్రాంతులకు



గురిచేసి మహిళ అని చూడకుండా ఇబ్బందులకు గురి చేశాడని, భూమి నాది అంటూ బెదిరించాడని, చివరకు రూ. 50 వేలు డిమాండ్ చేస్తే అంత డబ్బు ఇవ్వలేని నేను భయంతో వెళ్లిపోయానని తెలిపింది. మళ్లీ ఇవాళ ఇల్లు కట్టుకునేందుకు ప్రొక్లైను తో పని చేస్తుండగా ఆ వ్యక్తికి సంబంధించిన అనుచరులు రవీందర్ అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడంతో ప్రొక్లైన్ పనులు నిలిపివేశారని, మా భూమిలో ఇల్లు కట్టుకుంటుంటే ఇలా కబ్జా చేసి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాకుండా కాలనీలోని గౌరీదేవి అనే మహిళను కూడా బెదిరింపులకు గురి చేశారని, మహిళలు అనేది చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కన్నీళ్లు పెట్టుకుంది. అసలే భర్త లేక చాలీచాలని పనులతో కుటుంబ పోషణ చేస్తుంటే మా భూమిని కబ్జా చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్టేషన్ కు వచ్చిన మహిళ ఎస్ హెచ్ ఓ హరికృష్ణ కు ఫిర్యాదు చేసింది. వెంటనే విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని కోరింది. ఇదే విషయమై బీసీ పద్మశాలి కాలనీకి చెందిన బాధితులు కలెక్టర్ కు, సీపీకి ఫిర్యాదు చేసిన కబ్జాదారుల ఆగడాలు ఏమాత్రం ఆగకపోవడంతో బీసీ కాలనీ కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాయని, నాకు న్యాయం జరగని ఎడల నా ఇంటి జాగలోనే నిరాహార దీక్ష చేస్తానని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది.

# ఆజంజాహి మిల్లు సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆల్ ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, పౌర హక్కుల సంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆజంజాహి మిల్లు కార్మికుల న్యాయమైన సమస్యను, ఆజంజాహి మిల్లు కార్మిక యూనియన్ భవనం కూల్చిన అంశాలపై ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, సీపీఎం పార్టీ జిల్లా నాయకురాలు నలగంటి రత్నమాల అధ్యక్షత వహించగా కార్మిక సంఘాల పక్షాన గన్నారపు రమేష్, ఏఐటీయూసీ నాయకులు, ముక్కెర రామస్వామి, సీఐటీయూ నాయకులు, సాగర్, నర్రా ప్రతాప్, ఎంసీపీఐ(యూ) నాయకులు, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు అక్కేనపల్లి యాదగిరి, ఐఎఫ్ టీయూ నాయకులు నున్న అప్పారావు, పౌర హక్కుల నాయకులు కొంపెల్లి ప్రవీణ్, టీపీఎఫ్ నాయకులు జనగం కుమారస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకుడు చుక్క శ్రీను, పీడీఎస్ యూ నాయకులు నరసింహారావు, పీవైఎల్ నాయకులు హరిబాబు, ఆజంజాహి మిల్లు



కార్మికుల సంఘం అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొంతం కృష్ణ, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్, ఆర్ఎస్పీ నాయకులు వల్లందాస్ కుమార్, మిల్లు కార్మికుడు రమేష్, కార్మికులు పాల్గొని చర్చించారు. పలు తీర్మానాలను ఆమోదించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ వాయిస్, మట్టెవాడ :** చిన్ననాటి దోస్తులు 23 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు హత్తుకొని అలాయి బలాయి చేశారు. ఆప్యాయంగా పలకరించుకొని, సెల్ఫీలు దిగుతూ బాల్య మిత్రులతో మళ్లీ చిన్న పిల్లలుగా మారి అల్లరల్లరి చేశారు. చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మోమెంటోలతో ఘనంగా సత్కరించారు. సోమవారం వరంగల్ నగరంలోని మట్టెవాడ ఆంధ్ర విద్యాభి వర్ధిని (ఏవీవీ) ఉన్నత పాఠశాల 2001-2002లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి చదువులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలిచుకున్నారు. ముందుగా చదువుకొనలేని ఎంతో మంది పేదల కోసం ఉచిత విద్యను అందించే ఆలోచనతో పాఠశాలను నెలకొల్పిన మహనీయులు ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవలకాలంచేసిన ఉపాధ్యాయురాలు బాలాదేవి ఆత్మ శాంతి కై నిమిషం మౌనం పాటించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి గురువులు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు మంచి ఉద్యోగాల్లో స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుని, ఉన్నత స్థానాలకు ఎదగడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో




పాఠశాలల శాశ్వత కాల సభ్యులు చందా శ్రీకాంత్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జగన్మోహన్ శర్మ, రాజేశ్వరి, వాసుదేవులు, ఫిలిప్ లాజరస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సంధ్యారాణి, పూర్వ విద్యార్థులు సంగీత , పాల అనిత, రమ, జ్యోతి, బీబీ తాహెరా, శిరీన్, ధనలక్ష్మి, స్వప్న, మానస, సరిత, లావణ్య, హేమ, రాకేష్ సింగ్, రాగం రాజు, కిరణ్ అంకతి శ్రవణ్, సుమన్, పసునూరి అజయ్, రవీందర్, తాత సురేష్, లింగబత్తుల రఘునాథ్, కోడి అజయ్, చక్రు, రాజేందర్ యుగంధర్, రంజిత్, రాంలాల్, పెరుగు రాజేష్, సట్ల సాంబశివుడు, బాలకృష్ణ, పవన్, పూర్ణచందర్, శంకర్ లతో పాటు 62 మంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డం
కేశవమూర్తి





# థమ్సప్.. 'తమ్మిశెట్టి' వెంకన్న



### కోకకోలా డిస్ట్రిబ్యూటర్‌గా వెంకటేశ్వర్లు తనదైన ముద్ర

### శీతలపానీయాల పంపిణీలో నంబర్ వన్

### వ్యాపార రంగంలో పరకాలలో అగ్రస్థానం

కృషి, పట్టుదల ఉంటే ఎంతటి కార్యాన్నయినా.. మరెంతటి అసాధ్యాన్నయినా సుసాధ్యం చేయగలడనే నానుడిని ఆయన నిజం చేశారు. వ్యాపార రంగంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. ఇందుకు నిదర్శనంగా తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రముఖంగా ఉదహరించవచ్చు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరకాలకు చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ థమ్సప్ వెంకన్నగా ఈ ప్రాంతానికి చిరపరిచుతుడు. కోకకోలా కంపెనీలో శీతల పానీయాల డిస్ట్రిబ్యూటర్‌గా తనదైన శైలిలో వ్యాపారం చేస్తూ చెరగని ముద్ర వేశారు. ముఖ్యంగా వ్యాపారంలో ఆయనకు ఆయనే సాటి. ఆయనకు ఆయనే పోటీ అనే స్థాయికి ఎదిగారు. శీతల పానీయాల పంపిణీదారుల కేంద్రం నడపాలంటే చాలా కష్టం అని అన్న వారి మాటలను పటాపంచలు చేస్తూ సుసాధ్యం చేశారు. పరకాలలో వ్యాపారాన్ని దినదినాభివృద్ధి చేసి 'బెస్ట్ డిస్ట్రిబ్యూటర్ అవార్డును సొంతం చేసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన వ్యాపారస్తులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరితో చెలిమి చేసే వెంకన్న ఏ ఆపద వచ్చినా ఆపన్న హస్తం అందిస్తారు. వ్యాపారంలో సాఫల్యానికి శిక్షణ, క్రమశిక్షణ, కఠిన శ్రమ అవసరం. వాటి గురించి భయపడకపోతే అవకాశాలు ఎప్పుడూ గొప్పగా ఉంటాయి అంటారాయన. కష్టించి పనిచేస్తే వ్యాపారంలో రాణించవచ్చునని ఆయన నిరూపించారు.

## కుటుంబ నేపథ్యం.. విద్యాభ్యాసం

1969 అక్టోబర్ 11న నేటి హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలో తమ్మిశెట్టి వనమాల, ఆగయ్య దంపతులకు వెంకన్న జన్మించారు. ఈయనకు అన్న, ముగ్గురు అక్కా చెల్లెళ్లు ఉన్నారు. వీరి తండ్రి ఆగయ్య పరకాలలో ఆయిల్ మిల్, టింబర్ డిపో, కిరాణా , కూల్ డ్రింక్స్ షాపులు నిర్వహించారు. వెంకన్న పరకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఇంగ్లీష్ టైపు హయ్యర్, లోయర్ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించారు. 1986లో స్వాతి టైప్ ఇన్ స్టిట్యూట్ ను ప్రారంభించి మూడేళ్ల పాటు దాని నిర్వహణ బాధ్యతలను చూశారు.1988 ఫిబ్రవరి 20న గొల్ల బుద్ధారం గ్రామానికి చెందిన శ్రీరామ్ హైమావతిని వివాహం చేసుకున్నారు. వీరికి సాయి కృష్ణ, భార్గవ్ ఇద్దరు కుమారులు. కోడళ్లు సంతోషి, హిమజతో పాటు, ముగ్గురు మనవలు అత్తర్వ్, అద్వైత్, అవిశిత కృష్ణలు ఉన్నారు.

## వ్యాపార రంగంలో ప్రవేశం..

1992లోతమ్మిశెట్టి వెంకన్న పరకాలలో ఉషా తేజ కూల్ డ్రింక్స్ షాపును ప్రారంభించారు. గతంలో తండ్రి ఆగయ్య నడిపిన హిందుస్థాన్ కొక కోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ గా బాధ్యతలు తీసుకున్నారు. పరకాల ప్రాంతంలోని సుమారు 100 గ్రామాలకు థమ్సప్ , మాజా, స్ప్రైట్, లిమ్కా తదితర పది రకాల శీతల పానీయాలను సరఫరా చేస్తున్నారు. వ్యాపారంలో పోటీతో పాటు, ఎన్నో సవాల మధ్య పట్టుదలగా ఆయన ముందుకు సాగుతున్నారు. సప్లై, వసూళ్లు, చెల్లింపులు కచ్చితంగా ఉండేలా చూడడంతో వినియోగదారుల్లో విశ్వాసం ఏర్పడింది. వాళ్ల దన్నుతో రెండు మండలాల పరిధిలోని గ్రామాలకు కొక కోలా ప్రొడక్ట్స్ ను పంపడంతో పాటు పరకాలలో సొంత ఇంటిలో పంపిణీ కేంద్రాన్ని అన్ని విధాలా విస్తరించారు.

## మార్కెటింగ్ లో దిట్ట..

తమ్మిశెట్టి వెంకన్నను చాలామంది మార్కెటింగ్ రంగంలో దిట్ట అని సంబోధిస్తారు. ఆయన దృష్టిలో మార్కెటింగ్ అంటే.. తిమ్మిని బమ్మి చేయడం కాదు. అబద్ధాలకు అందమైన ముసుగేసి శీతల పానీయాలను అమ్ముకోవడమూ కాదు. దుకాణదారులు, చిరు వ్యాపారులకు చేరువ కావడానికి ఇదొక మార్గం. శీతల పానీయాలు సేవించే వారి ఆసక్తులు, అభిరుచులు తెలుసుకోవడానికి ఓ మంచి అవకాశం. వినియోగదారులను తమ మనుషుల లాగానే ఆయన భావిస్తారు. కష్టసుఖాలు వారితో పంచుకుంటారు. ఆదాయ వ్యయాలతో పాటు, మంచి చెడులు ముచ్చటిస్తారు. కస్టమర్ల సలహాలు, సూచనలు వెంకన్న తప్పక పాటిస్తారు. పోటీ మార్కెట్లో వినూత్నమైన వ్యూహాలు అమలు చేస్తారు. కాబట్టే, వెంకన్నలోని సహజ ప్రతిభకి 'పరకాల' జీవితం మెరుగు పెట్టింది. గొప్ప విజయాలు సాధించవచ్చునన్న ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది.



## పత్యేక తెలంగాణ ఉద్యమంలో..

తమ్మిశెట్టి వెంకన్న ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు, పరకాల జిల్లా సాధనోద్యంలో చురుగ్గా పాల్గొన్నారు. సుదీర్ఘకాలం స్థానిక ప్రజలు నిర్వహించిన పోరాటాలకు ఆయన వెన్నుదన్నుగా నిలిచారు. జనసంఘు మూలాలున్న కుటుంబం నుంచి వచ్చి వ్యాపారంలో స్థిరపడ్డ ఆయన ప్రత్యర్థుల ఆలోచనలను ముందుగానే పసిగట్టి అందుకు అనుగుణంగా ముందుకెళ్తారు. ఏ రాజకీయ పార్టీతో అంట కాగరు. ఎవరి వద్ద మోకరిల్లరు. ఆయన పనేదో ఆయన చేసుకుంటూ వెళ్తారు. హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ముఖ్య సలహాదారుడిగా పనిచేస్తున్న ఆయన ఆ సామాజిక వర్గానికి చెందిన వారి సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఓ తండ్రి లేని అమ్మాయిని చదివిస్తున్నారు. వాసవి, రోటరీ, లయన్స్ క్లబ్ లో సభ్యుడిగా పని చేస్తున్న ఆయన పరకాల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఈ ఆలయం మూల నిధి కోసం ఐదు లక్షల రూపాయలను డిపాజిట్ చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమ్మిశెట్టి వెంకన్న ఐక్యతగా సాగుతూ సామాజిక వర్గ బలాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.







# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- భారీ కటౌట్ కు పాలాభిషేకం
- 72వ జన్మదినం సందర్భంగా 72 కిలోల భారీ కేక్ కట్టింగ్
- వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినం వేడుకలను సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మమైదాన్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ కు పాలభిషేకం, పులాభిషేకం నిర్వహించారు. కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా 72 కిలోల భారీ కేక్ కట్ చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా బీఆర్ఎస్ కార్యకర్తలతో గులాబీ మయంగా మారింది. అనంతరం మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు సీకేఎం కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్..

**- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన స్వాప్నికుడు కేసీఆర్ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధి 61వ డివిజన్ సిద్ధార్థ నగర్ లోని సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఫాతిమా చౌరస్తాలోని మదర్ థెరిస్సా విగ్రహం సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు సుంచు కృష్ణ, ఇమ్మడి రాజు, కుమ్మరి కోటిలింగం, దువ్వ కనక రాజు, హరినాథ్, రంజిత్, తాళ్లపెల్లి రమేష్, ప్రభాకర్, జానకి రాములు, వెంకన్న, పుల్లయ్య, రాంచందర్, పరుశురాములు, షఫీ, సాంబయ్య , అనిల్, శ్రీకాంత్ చారి, భరత్, మహమూద్, రఘురాం, హరి, శేఖర్, కిట్టు, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు..

కేసిఆర్ జన్మదినం సందర్భంగా వేయి స్తంభాల దేవాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే అదాలత్‌లోని కోర్టు ఆవరణలో బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు సహోదర్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దామెరలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, దామెర :** దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే సబ్బండ వర్గాలు సంతృప్తి చెందాయన్నారు. తిరిగి తెలంగాణ ప్రజలు కేసీఆర్ నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, దుబాసి నవీన్, పున్నం సంపత్, కూనాటి సునీల్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధికారి లక్ష్మీ రామాకాంత్ కు వినతి

**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి లక్మీ రామాకాంత్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జనుగానీ అశోక్, ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెంకటేశం, ఈసీ మెంబర్ అర్శం శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యక్షులు మనోహర్, జాయింట్ సెక్రటరీ శివ శంకర్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు యాదగిరి, శ్వేత తదితరలు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించకపోతే
# విధులు బహిష్కరిస్తాం..

- కేఎంసీ ఏడీకి మెస్ కార్మికుల వినతి
- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి సమస్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ వైద్య కళాశాల హాస్టళ్లలో విధులు నిర్వహిస్తున్న 86 మంది కార్మికులకు గత ఏడు నెలలుగా వేతనాలు చెల్లించడంలేదని మండి పడ్డారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కాకతీయ వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ కు కూడా వినతి పత్రం అందజేశారు. ఆదివారంలోగా వేతనాలు చెల్లించని పక్షంలో విధులు బహిష్కరించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఏడు నెలలుగా జీతాలు లేకుంటే పూట గడిచేదెట్లా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్, బిట్ల రాము, జూపాక ప్రకాష్, డి.రాణి, పల్లె రాజకుమారి, మానుపటి కవిత, బరుపుటి యాకయ్య, మంద కవిత, హన్మకొండ బాబు, సిలువేరు సుమంత, మేకల శైలజ, పి.కోమల, సుజాత, రషీదా అరిఫ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**వరంగల్ వాయిస్, జనగామ :** తరచూ రక్త దానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రాణ దాతలుగా గుర్తించబడతారని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, జనగామ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్లు పోకల జమున, గాడిపల్లి ప్రేమలత రెడ్డి అభిప్రాయ పడ్డారు. సోమవారం ఉదయం కలవకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సౌజన్యంతో స్థానిక రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ పూర్వ రీజియన్ చైర్మన్, రక్తదాన శిబిరం కోఆర్డినేటర్ లయన్ కదిరె రాజశేఖర్ రెడ్డి తొలుత రక్త దానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. క్లబ్ కోశాధికారి పులగం సురేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు గతంలో రక్తదానం చేసిన అనుభవం ఉన్నవారు తొలి రౌండ్ లో రక్త దానం చేసి స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికీ రక్తనిధి వైద్యాధికారులు డాక్టర్ పి.కరుణాకర్ రాజు, డాక్టర్ మార్తాల దివ్య ధృవ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం



చేసిన ప్రతి ఒక్కరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడమే కాక వారు కోరిన సమయంలో సంవత్సరంలోగా ఒక యూనిట్ రక్తం ఉచితంగా ఇస్తారని తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి.నాగేశ్వర రావు, జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు, లయన్స్ ప్రముఖులు అల్లాడి ప్రభాకర్ రావు, మహేశ్వర్ రావు, క్లబ్ కార్యదర్శి శ్యాం సుందర్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టి.సురేశ్ రెడ్డి, పార్టీ ప్రముఖులు డాక్టర్ పి.సుగుణాకర్ రాజు, పి.సుధ, వి.అనిత, టి.మల్లికార్జున్, నీల యాదగిరి, సోషల్ మీడియా ఇంచార్జి రాజ్ కుమార్, పలువురు మాజీ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రక్త దానం చేసిన వారిలో సందీప్, ధర్మపురి శ్రీనివాస్, మసీ, పాండు, మహ్మద్ మాజీద్, దయాకర్, సలీం, ఘులం, రిజవాన్, అంజాద్, సౌడా మహేష్, ఎండీ అలీముద్దీన్, ఎండి ఫయాజ్, రాజు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com